# బాధ్యులెవరు?

## — పైడిశ్రీ

తలుపులు కొడుతున్న శబ్దం, వానపడుతున్న చప్పుడుతో కలిసి లీలగా వినిపించేసరికి చదువుతున్న పుస్తకం ప్రక్కన పెట్టేసి హాల్లోకొచ్చి లైటు వేశాను.

ఎదురుగా...కోమలి.

గుండెలు ఝల్లుమన్నాయి.

"కోమలీ నువ్వా !!?"

వర్షంలో బాగా తడిసినట్లుందామె. కనీసం ఆమెని లోనికి ఆహ్వానించాలని కూడా అనిపించలేదు నాకా క్షణంలో మాయింటి గోడలకప్పు వేపు చూస్తూండిపోయాను...ఆ ప్రదేశానికి క్రొత్త వాణ్నైనట్లు.

"ఎలా వచ్చావ్...?!"

"రైల్లో"

"రైల్లో సరే...ఒక్కదానివే వచ్చావా"

"అవును"

ఆమె సమాధానానికి భయమేసింది నాకు. అదృష్టవశాత్తు యింట్లో వాళ్ళంతా రామనగర్ పెళ్ళి కెళ్లారు. రేపు ఉదయంగాని తిరిగిరారు ఒకవేళ యీలోపు ఎవరైనా వెనక్కి తిరిగి వస్తే...?!

నా వూహకి నేనే ఒణికిపోయాను.

నా మొహంలో విరిగిపడుతున్న భావచ్ఛాయల్ని, తనభాషలోకి అనువదించుకుంటున్నట్లుందామె.

ఎక్కడ వైజాగ్...ఎక్కడ ఒంగోలు...

ఒంటరిగా వచ్చిందట.

కోమలి కెంత ధైర్యం.

మళ్ళీ ఆమెవేపు అదోలా చూశాను. అసలు నేనున్నది స్వప్నంలోనో వాస్తవంలోనో అర్థంగాక వెర్రివాడిలా చూస్తున్నాను. వ్రేళ్ళ చివరల్లో సన్నని కంపన...!

"బాగా తడిసినట్లున్నావ్, లోపలికిరా"

"తడవకపోతే యిట్నుంచిటే పంపిస్తావా" అన్నట్లు చూస్తూ లోనికి అడుగెట్టింది కోమలి

ఆమె నా గదిలోకొచ్చాక తలుపులు మూసేసి ఫ్యాన్ స్పీడ్ పెంచాను. ఎంతగాలి వీస్తున్నా చెమట మాత్రం నదిలా పొంగుతోంది.

టవల్ అందించబోయాను.

అప్పటికే ఆమె చేతిలో ఓ టవలుంది, అదీ నాదే.

"ఈ మెరుపుదాడి ఏమిటి కోమలీ"

"ఉత్తరం వ్రాశాను అందలేదా?"

"అందలేదే" అబద్ధమాడాను వీలయినంత చక్కగా, నమ్మేట్లుగా మెదడులో ఈటెలు పెనుగులాడుతున్నట్లుంది.

"ఎంతగా చెప్తున్నా వినిపించుకోకుండా నన్ను ఆ పశువుకే యిచ్చి కట్టబెట్టాలని చూస్తున్నారు అందుకే నేను మనసావాచా కోరుకున్న నీ దగ్గరకు పరుగెత్తుకొచ్చాను"

"వచ్చేటపుడు మంచీ చెడు ఆలోచించొద్దూ.." నా కంఠం నాకే విచిత్రంగా వినిపించింది తల వెంట్రుకలు చిక్కు తీసుకోవటం ఆపి నావేపే నిశ్చలంగా చూడసాగింది కోమలి

"మన అదృష్టం బావుండి యీ రోజుయింట్లో మావాళ్ళులేరు లేకుంటే యీ పాటికి ఎంత రభస జరిగేదో"

"ఎంత రభస జరిగినా చివరికి మంచే జరగట్టయితే అది భరించడానికి నేను సిద్ధంగా వున్నాను"

యిప్పుడు, కోమలి ఏం మాట్లాడినా కోపం వస్తోంది నాకు నన్ను గమనిస్తోందో లేదో మాత్రం నాకు తెలీదు

నా కదలికలు, నా మాటలు, నా భావాలు కోమలిని కలవరపరుస్తాయని తెలుసు. ఈ పరిస్థితుల్లో కోమలికి అందించవలసిన ఆహ్వానం యిది కాదని తెలుసు ఈ ఆహ్వానానికి ఆమె ముఖం జేవురించి. రక్తాన్ని పులుముకుంటుందని తెలుసు కాని మొహం మీద పరుచుకున్న వెంట్రుకలు మాత్రం తమ విధి నిర్వహిస్తున్నాయి. ఆమె కావాలనే జుట్టు మొహం మీదనే పరుచుకుంటోందని గమనించాను.

"కోమలీ"

"ఊఁ"

"భోంచేశావా?"

"......"

"ఏమిటి మాట్లాడవ్"

"ఆనందాతిరేకంలో గొంతు పెగల్లేదు" ముక్కలు ముక్కలుగా వినిపించింది ఆమె కోమలమైన కంఠధ్వని అందులో గూడు కట్టుకుని వున్న తుఫాను వుంది. తీగెలు తెంచుకున్న సుడిగాలి వుంది

"బట్టలు మార్చుకో భోంచేద్దువుగాని"

"ఆకలిగా లేదు"

ఆమె అబద్ధమాడుతోందని ఆమెకు, నాకూ తెలుసు.

రేడియో ట్యూన్ చేశాను.

"జనరంజని కార్యక్రమంలో చివరిపాట..." అనౌన్సర్ కంఠం ఖంగుమంది

"గూడొదిలి వచ్చావే గువ్వా..."

కోమలీ నేనూ మౌనంగా పాట వింటున్నాం సమయానుకూలమైన పాట వినిపించిన వివిధ భారతికి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాను.

* * *

"నీ ఉత్తరంలోంచి రాలిపడే వెన్నెల కోసం ఒక చకోరం కాచుక్కూర్చుని వుంటుందని మర్చిపోయావా సారథీ" అంది కోమలి సన్నగా

"ప్రతిసారి వ్రాయాలనే అనుకుంటాను కాని అస్తమానూ నీకు ఉత్తరాలు వ్రాసి నిన్ను యిబ్బంది పెట్టటం యిష్టంలేక..." నేను చెప్పిన కారణం అసలుకారణం కాదని కోమలికి తెలుసనీ నాకు తెలుసు తెలిసి తెలిసి పొరపడ్డంలోని గూఢార్థం ఋజువు చేసుకున్నట్లనిపించింది నాకు.

"ఇన్ని మాటలు మాటాడావు బాగున్నావా"

నా కదలికలు, నా మాటలు, నా భావాలు కోమలిని కలవరపరుస్తాయని తెలుసు. ఈ పరిస్థితుల్లో కోమలికి అందించవలసిన ఆహ్వానం యిది కాదని తెలుసు. ఈ ఆహ్వానానికి ఆమె ముఖం జేవురిస్తుందని తెలుసు.

అః ఒక్క మాటన్నావా" అందామె ఆశ్చర్యపూరిత నయనాలతో

నిజమే ఆ మాటఅన్లేదు నేను ఎలాఅనగలను ఏ మాటైనా గుండెలో అసలు ఆ భావనేలేనప్పుడు. మౌనంగా వుండిపోయాను

ఆమెను చూస్తోంటే జాలేసింది నాకు

సమాజంలో కొంతమంది వుంటారు గొరంతలు కొండంతలుగా వూహించుకుని ఆ వూహల్ని తా స్వంతంతో ముడిపెట్టుకుని మారిసిపోయే వాళ్ళు

సరిగ్గా ఆ కోవకి చెందిన వ్యక్తి కోమలి

ఆమె అందంగా వుండదు. అయినా తను అందగత్తెననుకుంటుంది ఆమెతో పరిచయమైన మర్నాడే "నువ్వు" అని ఏకవచన ప్రయోగం చేసిం ద అలాగని ఆ తత్వాన్ని సంస్కారహీనం అనుకోకూడదు.

ఒకరితో పరిచయమైనప్పుడు అతను లేదా ఆమె అప్పుడే తమకు అత్యంత చేరువైనట్లు... ఒక్క నిముషంలో తమ పరిచయం వేయి వసంతాల్ని అనుభవించినట్లు...తాము విడదీయరానంత ఆత్మీయులైనట్లు ... "ఒరే అనో... "నువ్వు అనో సంబోధించకపోతే ఆ ఆత్మీయతకు సార్థకత లేనట్లు భావిస్తారు. తదనుగుణంగా ప్రవర్తిస్తారు ఆ ప్రవర్తన వెనుకవున్న అసహ్యపు నీడల్ని గుర్తించలేనివారు తత్వాన్ని అపార్థం చేసుకుంటారు

నేను వైజాగ్ లో చదువుకుంటున్నప్పుడు కోమలి పరిచయమైంది.

ఎలా...?

* * *

బి.కామ్ ఫైనలియర్ చదువుతున్నాను వైజాగ్‌లో వెంగమాంబవీధిలో వారూం. అందులో నాతోబాటు వాసు కూడా వుంటూండేవాడు అతను మంచి బ్రిలియంట్ స్టూడెంటని అందరూ ప్రైజ్ చేస్తుంటారు అతని పెర్‌ఫార్మెన్స్‌కూడా సర్‌ప్రైజ్ చేసేంది అందర్నీ వాసుకి ఆడాళ్ళ పిచ్చి. ఎప్పుడు చూసినా వాళ్ళకోసమే అన్వేషిస్తుంటాడు చల్లగా రాములు అని ఒక బ్రోకర్ని పట్టుకుని అతని ద్వారా తన లక్ష్యం నెరవేర్చుకునేవాడు అతను కోరుకున్నది అందుకున్న సందర్భాలకంటే కోరిక చేతిలో చావుదెబ్బతిన్న సందర్భాలే ఎక్కువ

పాఠాలు చదవడం, ట్యూషన్లకెళ్ళడం నా "హాబీ"గా మార్చుకున్నాను గనుక, వాసు స్వతహాగా బిలియంట్ స్టూడెంట్ కావడంవల్ల మాకు సబ్జెక్ట్‌లేవీ మిగల్లేదు కాబట్టి చదువుగురించి ఏ బాధాలేకపోయేది. కాని నాలోనూ ఒకలాంటి గర్వం ప్రవేశించటంతో ఎక్కడో ఆలోచనలో నల్లటి గీతలు పడ్డాయి. క్రమంగా వాసులోని బలహీనతలూ పరిమళం నన్నూ చుట్టెయ్యసాగింది.

"ఒరేవాసూ ... నీ తిరుగుళ్ళు చూస్తోంటే నాకూ కోరిక రేగుతోంది".

"చెప్పుతో కొడతా ఆ కూత కూశావంటే. నా తిరుగుళ్ళు చూసి నీకో కోరిక రేగడమేంటి నాక్కూడా సుఖపడాలని వుంది అను. ఒప్పుకుంటాను".

"పోనీ అలాగే అనుకో"

"అయితే రెండ్రోజులాగు రాములు గాడితో మాట్లాడి "ఫిగరీ ఏదైనా వుందేమో కనుక్కొని చెప్తాను"

"అంటే...నేనుకూడా రాములుగాడి కొంప కెళ్ళాలా?"

"తప్పదుమరి"

"అమ్మో నాకు భయం",

"మరెలా..."

"ఆమెను రూమ్‌కే రప్పించుకుంటే"

"ఇల్లుగలాయన తెడ్డు తిరగేసి కొడతాడు"

"................"

"నీకు ఈ కేసులు వద్దుగానీ...ఓ ఐడియా చెప్తాను వింటావా"

"ఏమిటో అది త్వరగా చెప్పు" తొందర చేశాను.

"మన రూమ్ ఎదురుగా ఓ పెంకుటిల్లు వుంది చూడు అందులో కోమలి అని ఓ ఫిగర్ వుంది.



చూట్టానికి కాస్తంత వికారంగా వున్నా దాన్ని కట్టుకున్నవాడు అదృష్టవంతుడు. "ఎందుకు? ఏమా కథ" అని వచ్చే ప్రశ్న లెయ్యక వెంటనే దాని మొహాన ఓ ఉత్కు పడేయ్. అంతే... తెల్లారి పొద్దునే నీకు లవ్‌లెటరొస్తుంది. నీ రిప్లైలో అసలు సంగతి లైట్‌గా బైటపెట్టు...అప్పుడే యిదంతా ఎందుకులే...ముందు ఆమెవేపు ఓ చూపు పారెయ్".

"చూస్తూ...చూస్తూ...అ కోతినెలా లవ్వు చెయ్యనా"

"లోపల వున్నది స్వీటయినప్పుడు...పైన చుట్టిన కాగితం ఏ రైతేనేం రా...ఐనా విన్ను ప్రేమించమనటం లేదే...జస్ట్...అలా నటించు దట్సాల్".

వాసు ప్రోత్సాహంతో అనాకారి అయినా కోమలిని ప్రేమించినట్లు నటించసాగాను. నేను అర వైమైళ్ళ వేగంతో వెళ్ళామనుకుంటే వెయ్యి మైళ్ళపై చిలుకే పోతోంది కోమలి. అప్పుడప్పుడు ఎవ్వరూ చూడకుండా వాకిట్లోకి వచ్చిచూసేది. నేను గనుక ఎదురుగ్గా వుంటే నవ్వేది. వెక్కిరించేది కాస్సేపు అలిగినట్లు నటించేది కాస్సేపు కోప్పడ్డట్టు చెయ్యి విసురుకోయేది. ఇంత చేస్తున్నా రమ్మన్నప్పుడు సినిమాకొచ్చేది కాదు. కనీసం మా రూం ప్రక్కింటికయినా వచ్చేది కాదు.

నాకసలే సహనం చాలా తక్కువ.

కొన్నాళ్ళయ్యాక బాగా విసిగిపోయాను.

ఒకరోజు సారధితో అన్నాను.

"ఒరే వాసూ! కోమలి లాభంలేదు. నీతో బాటు నేనూవస్తాను. తీసుకెళ్ళు".

"వద్దురా సారధీ"

"ఏం...ఎందుకని"

"నువ్వు నాతో తిరిగితే చివరికి నాలాగే తౌతావ్"

"ఇప్పుడు నీకేం అయిందని"

"ఏం కాలేదని...ప్రపంచంలో వున్న సుఖ రోగాలన్నింటిని సమావేశపర్చి అధ్యక్షోపన్యాసం యిస్తున్నాను. ఇంతకంటే ఇంకా ఏం కావాలి"

ఆకాశం ఓ ప్రక్క వూడి నా నెత్తిమీద పడ్డట్లయింది వాసు మాట విన్నేసరికి. కాస్సేపటిదాకా బుర్ర పనిచెయ్యలేదు

ఆ తర్వాత గుండెల్ని తన్నిపెట్టిన వరద ఎక్కడో ఇంకిపోయింది. గొంతులో కొట్టుకులాడుతున్న తృష్ణ ఎక్కడో అంతర్ధానమైంది.

పెట్టుడు దంతంలాంటి కోమలిమీద ప్రేమ దాకూ ఏ చీకట్లోనో రాలిపోయింది. మనసంతా శూన్యంగా బరువుగా తయారయింది.


ఫైనలియర్ పరీక్షలు వచ్చాయి

వాసు పరిస్థితి మరీ తీవ్రంగా వుండేసరికి హాస్పిటల్లో చేరాడు.

పరీక్షలు జరుగుతున్నప్పుడు. హాస్పిటల్ కెళ్తూ వస్తున్నప్పుడు కోమలినుంచి వస్తున్న ప్రేమ లేఖలు కాళ్ళముందరొచ్చి పడుతున్నాయ్

పరీక్షలైపోయినా నేనింకా రూమ్‌లో వుండేసరికి తనకోసమే అనుకుంది కోమలి. అసలు సంగతి నాకు తప్ప మరెవ్వరికీ తెలీదు కోమలిని నా కౌగిట్లోకి ఎంత త్వరగా తీసుకోగలిగితే అంత మంచిదని మొదట్లో పెళ్ళి చేసుకుంటానని ప్రమాణం చేశాను ఆమాట ఆమె ఉత్తరంలో వ్రాసినప్పుడల్లా చెమట్లు పడతాయి సుఖవ్యాధులన్నీ సామూహికంగా దండెత్తడంతో వాసు దుర్మరణం పాలయ్యాడు. ఆ సంఘటనతో మైండ్ పూర్తిగా చెదిరిపోయి ఒంగోలు వచ్చేశాను. వచ్చికూడా ఆర్నెలవుతోంది. అసలు కోమలి సంగతి ఆలోచించడం మానేశాను ఆమె గుర్తొచ్చినప్పుడల్లా ఆమెని నేను మోసం చేసిన విధమూ...పవిత్రమైన ప్రేమకి ఒక వ్యాఖ్యానం చెప్పినతీరూ

కరాటె



—మల్లిక్



## ఆలోచించు

"మన పక్క వీధిలో పార్వతి లేదూ వంటిమీద కిరోసిన్ పోసుకుని అంటించుకుందిట" అంది అపర్ణ, ఆనంద్‌తో

"నువ్వలాంటి పిచ్చిపన్లు చెయ్యకు. దాని కోసం నేనెంతసేపు క్యూలో నిలుచుంటున్నానో ఆలోచించు..." అన్నాడు ఆనంద్.

-పి. బ్రహ్మాజీ (చిలకలూరిపేట)

ప్రోటీ (భార్య-భర్త)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

మనసులో మెరుపుతీగెల్లా గుచ్చుకుపోయి ఎప్పుడో ఏ నిద్రలోనో మటుమాయమౌతాయి.

* * *

"బట్టలు మార్చుకుంటాను" మెల్లిగా గొణిగింది కోమలి

మవునంగా గది బైటికొచ్చేశాను. ఇట్నుంచిటే పారిపోవాలనిపిస్తోంది. కోమలి తనని పెళ్ళి చేసుకోమంటుందా? -అంటుందా ఏమిటి...ఆమె పారిపోయి రావడంలో ఆంతర్యం అదేనని ఓ ప్రక్క స్పష్టమవుతోంటే

పెళ్ళి విషయం సరే. యిప్పుడెవరయినా యీ యింటికొస్తే ఏమిటిచెయ్యడం. దాదాపు మన దేశ జనాభా సంఖ్యను దాటిపోతున్నాయి ఆలోచన్లు...

"కోమలి యిక్కడ వుండటం ప్రమాదం"

ఏవో రంగురంగుల సముద్రాల్లోంచి ఆకాశమంత సొరచేపలు నాకేసి కళ్ళు తిప్పుతూ రమ్మన్నట్లు సంకేతాలు పంపిస్తున్నయ్

ఎదో సౌధ ...దానిమీద కోమలి

అందరూ ఆ సౌధం వేపు, సౌధం మీది కోమలివేపు చూసి పెద్దగా నవ్వుతున్నారు. ఆ సౌధం గోడల నీడల్లో దాక్కున్న నా మీద గోడలు ఒక్కటొక్కటే విరిగిపడుతున్నయ్. నేను పారిపోతున్నా నావెంట నడిచి వస్తోంది సౌధం, సౌధం వెంట కోమలి. కోమలి వెనుక ఓ అరణ్యం.

"లాభం లేదు. కోమలిని యీ యింట్లోంచి తరిమెయ్యాలి లేకుంటే నా బ్రతుక్కి పీడలా చుట్టుకునేట్లుంది"

"పాపం...ఆడది"

"అవన్నీ ఆలోచిస్తే చివరికి నా ఉనికికే



## రచనలు

"ఏమిటి తాయారూ! నువ్వీ మధ్య కథలు రాయడంలేదు?" అడిగింది అరుణ

"అవునే ఆఫీసుకి సెలవులిచ్చాక కుదిరి చావడంలేదు" వాపోయింది తాయారు

-ఎ. నాగమల్లేశ్వరరావు (మచిలీపట్నం)

ప్రమాదం"

"అందుకని"

"తిరిగి వాళ్లింటికే వెళ్లే ఏర్పాట్లు చెయ్యాలి"

ఓ పరిహాసం!

బట్టలు మార్చుకోవడం పూర్తయిందేమో ఆవిడే తలుపు తీసి చూసింది. "ఈ వెధవ వున్నాడా పారిపోయాడా" అన్నట్లు గదిలోకెళ్లాను

"కోమలీ...ఎన్నాళ్లు బావ యిక్కడ" అలా అడగ్గూడదని తెలిసినా అడిగాను.

"జీవితాంతం"

"అదెలా సాధ్యం..."

"మన పెళ్లయితే యింకా చాలా చాలా సాధ్యమౌతాయి"

నా గుండెలకు కొండల్ని వ్రేలాడదీసినట్లయ్యింది

"పెళ్లికిప్పుడేం తొందరొచ్చింది... ముందు నాకు ఉద్యోగం రాని...అంతవరకూ మీ యింటి దగ్గర వుండు"

"ఇహ జీవితంలో ఆ యింటి మొహం చూడకూడదనుకున్నాను"

ఆమె వూహలో పెళ్లంటే ఎంత తమాషా!

నా మాటల్లో కూడా...!

ఇదేదో బొమ్మలాటలాగుంది.

"తప్పదు కోమలీ... నాకోసం మీ యింటికెళ్లక తప్పదు"

"నేను వెళ్లనుగాక వెళ్లను. వెళ్తే నన్ను ఆ చెవిటిదున్నకిచ్చి పెళ్లిచేస్తారు అతనంటే నాకు అసహ్యం"

"నువ్వంటే నాకు అంతకన్నా అసహ్యం" అనాలనిపించినా నోరెత్తలేదు నేను. లాభంలేదు...ఆమె అంతట ఆమె వెళ్లిపోయే మార్గం వెదకాలి అదీ యీ రాత్రి లోపుగా...! నేను హాల్లో పడుకున్నాను.

రైలు పట్టాలు దుడుంబావు ప్రాణం పోసుకుని బొమ్మలా వుంది వాతావరణం.

గది ముందరాగి తలుపు తట్టాను.

కోమలి మేలుకున్నట్లే వుంది. వెంటనే తలుపులు తెరుచుకున్నాయి.

లోపలి బోల్ట్ వేస్తోంటే నావేపు ఆశ్చర్యంగా చూసింది కోమలి

ఎదురుగా వెళ్లి ఆమె భుజమ్మీద చెయ్యి వేశాను దూరంగా జరిగింది అసలు నేనలా ప్రవర్తిస్తానని ఆమె కల్లోగూడా వూహించనట్లుంది

"సారధీ..."

సమాధానంగా చిన్నగా నవ్వాను... ఒకే ఒక్క దాహాన్ని నవ్వులో ధ్వనింపచేస్తూ.

ధ్వని అర్థమైనట్లుంది రెట్టింపు భయంతో చూసింది

"భయమెందుకు...నేనేగా"

"నువ్వయితే మాత్రం... పెళ్లిగాకుండానే"

"ఎలాగూ మన త్వరలో భార్యాభర్తలం కాబోతున్నాం గదా"

"అయినా...యిప్పుడేం వద్దు...ప్లీజ్ నన్ను బాధించకు"

వణుకుతోంది కోమలి

"ఎవరైనా వస్తారని మనల్ని చూస్తారని భయమా" కొంచెం దగ్గరయ్యాను

వెనక్కి జరిగి జరిగి ఓపికలేక గోడకొట్టుకుని ముందుకు తూలింది కౌగిలించుకోబోయాను

అప్పటికే ఆమె సూట్‌కేస్ దగ్గరగా రావటంతో...అక్కడికి గుమ్మం దగ్గర కావటంతో గబగబా బోల్ట్ తీసేస్తోంటే నేను నిశ్చేష్టుణ్ణయినట్లు చూడసాగాను...కావాలని బుద్ధిపూర్వకంగా ఆలస్యం చేస్తూ

తీరా బైటికెళ్లిపోయాక "కోమలీ...కోమలీ" అంటూ వెంటబడ్డాను. అయినా ఆమె కనిపించలేదు

చీకటి వెలుగుల ఊబిలో ఎక్కడో కూరుకుపోయింది. అంతా అయిపోయాక నాలో యింత రాక్షసత్వం వుందా అని నన్ను నేను పరిశీలించుకోసాగాను ఆలోచించి ఆలోచించి పడుకోబోతున్న క్షణంలో దండెం మీద కోమలి ఆరవేసిన చీర, రవికె కనిపించాయి.

జాగ్రత్తగా తీసి నా బట్టల మధ్య దాచేశాను.

* * *

కోమలి దగ్గిర్నుంచి వుత్తరం రావటంతో వేసవిలో తొలకరి నవ్వినట్లయ్యింది ఉత్తరం విప్పాను. అన్నీ బండ బూతులే.

నేను దుష్టుణ్ణట...దుర్మార్గుణ్ణట...సంస్కారహీనుణ్ణట...రాక్షసులకన్నా రాక్షసుణ్ణట.

ఎటువంటి సంఘటనలు జరిగితే ఆమె అనుభవించిన బాధ నాకు తెలుస్తుందో...నాకు ఏమే వ్యాధులు వచ్చి ఎటువంటి చావు రావాలో ఉత్తరంలో విపులంగా వ్రాసింది

మొదట్నుంచి ఆమె, నా దృష్టికి లఘువే గనుక ఆమె తిట్టినతిట్లు నన్ను అంతగా బాధించలేక పోయాయి పైగా ఆమెచేత అంతగా అసహ్యించుకోబడిన దుకు సంతోషం వేసింది

ఆమె నన్ను ఎంతగా అసహ్యించుకుంటే అంత మంచిది. ఆమె నా జీవితంలోంచి ఎంత దూరంగా పారిపోతే అంత శ్రేయస్కరం. ఆ మధ్యాహ్నమే ఆమె చీర జాకెట్టు రిజిష్టర్ పోస్ట్ చేశాను.

ఆమెకు సంబంధించి ఇటూ అటూ వూగుతున్న కాలం ఫలితంగా ఒక్కటి మాత్రం నా గుండెల్లో కలుక వేస్తూనే వుంటుంది.

"ఒక ఆడదానితో క్రూరంగా ఆడుకున్నాను. ఇందుకు తగ్గ ఫలితం ఎప్పుడో ఒకప్పుడు తప్పక అనుభవిస్తాను ✻

గోల

-వై. శ్రీనివాస్

